బాధ్యతలు చేపడుతున్న అనూరాధ

నోటిఫికేషన్లపై త్వరలో కీలక నిర్ణయం

- ఎపిపిఎస్‌సి ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనూరాధ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉద్యోగాలకు సంబంధించి కొత్తగా ఇవ్వాల్సిన నోటిఫికేషన్లపై వీలైనంత త్వరగా కీలక నిర్ణయం తీసుకుంటామని ఎపిపిఎస్‌సి ఛైర్‌పర్సన్ ఎఆర్ అనూరాధ తెలిపారు. గురువారం ఉదయం విజయవాడలోని కమిషన్ ప్రధాన కార్యాలయంలో ఆమె బాధ్యతలు స్వీకరించారు. అనూరాధతో కమిషన్ కార్యదర్శి జె ప్రదీప్‌కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. బోర్డు సభ్యులు, కార్యదర్శితో పాటు ఇతర అధికారులు అభినందనలు తెలిపారు. అనంతరం ప్రస్తుతం పెండింగ్లో ఉన్న నియామకాలపై బోర్డు సభ్యులు, అధికారులతో ఛైర్‌పర్సన్ సమీక్షించారు. గ్రూప్-1, 2 సహా నిర్వహించాల్సిన పలు నియామక పరీక్షలు, ఇంటర్వ్యూలపైనా, ఉద్యోగాల భర్తీ కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన ప్రతిపాదనలపైనా ఆరా తీశారు.

నిర్వాసితుల గళం... పూనెం సత్యనారాయణ

- సంతాప సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- విఆర్.పురం (అల్లూరి జిల్లా)

ప్రజాసమస్యలు, ముఖ్యంగా పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి పూనెం సత్యనారాయణ అలుపెరగని పోరాటాలు చేశారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కొనియాడారు. బుధవారం హఠాన్మరణం చెందిన సిపిఎం ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా కమిటీ సభ్యులు, పెద్దమట్టపల్లి మాజీ సర్పంచ్ పూనెం సత్యనారాయణ సంతాప సభ గురువారం రేఖపల్లిలో జరిగింది. సత్యనారాయణ భౌతికకాయానికి వి.శ్రీనివాసరావు సహా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు, వివిధ పార్టీల నేతలు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. సంతాప సభలో వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సత్యనారాయణ అకాల మరణం పార్టీకి, ఆయన కుటుంబానికి తీరని లోటని అన్నారు. మండలంలో పార్టీ బలోపేతం కోసం, పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం 40 ఏళ్లపాటు పనిచేశారని వివరించారు. ఆయన కుటుంబం యావత్తు పార్టీలో, వివిధ పదవుల్లో ఉంటూ ప్రజా సేవ చేస్తోందని తెలిపారు. సత్యనారాయణ ఆశయ సాధనకు కృషి చేయడమే ఆయనకు అర్పించే ఘననివాళని పేర్కొన్నారు. ఆయన పోరాట వారసత్వాన్ని కుటుంబం ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నీతి, నిజాయితీ, పట్టుదల కలిగిన వ్యక్తిని కోల్పోయామన్నారు. పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సత్యనారాయణ గొప్ప పోరాట పటిమ కలిగిన నేతని, నేటి తరం ఆయనను స్ఫూర్తిగా తీసుకుని పోరాటాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు మాట్లాడుతూ సత్యనారాయణ క్రమశిక్షణ తో పార్టీలో, ప్రజా సంఘాల్లో చురుకైన పాత్ర పోషించారని తెలిపారు. ఆయన మృతి కార్మికోద్యమానికి తీరని లోటని అన్నారు. సభకు సిపిఎం మండల కార్యదర్శి సోయం చినబాబు అధ్యక్షత వహించారు.

సత్యనారాయణ భౌతికకాయంపై పూలమాల వేసి నివాళ్లర్పిస్తున్న వి.శ్రీనివాసరావు

అశేష జనవాహిని నడుమ అంతిమ యాత్ర

సంతాప సభ అనంతరం అశ్రు నయనాలతో అశేష జనవాహిని నడుమ సత్యనారాయణ అంతిమ యాత్ర రేఖపల్లి నుంచి నూతిగూడెం వరకు సాగింది. తమ నేతను కడసారి చూసేందుకు జనం భారీగా తరలివచ్చారు. సంతాప సభ, అంతియ యాత్రలో సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు, లోతా రామారావు, మట్ల వాణిశ్రీ, నాయకులు మేకల నాగేశ్వరరావు, ఎంపిపి కారం లక్ష్మి, సిపిఎం తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి టి.అరుణ్, సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు ఎజె.రమేష్, గడ్డం స్వామి, బండారు శరత్, ఎంబి నరసారెడ్డి, ఎఐటియుసి తెలంగాణ నాయకులు సిహెచ్.సీతామహాలక్ష్మి, పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎపిఇపిడిసిఎల్‌కు జాతీయ అవార్డు

ప్రజాశక్తి - సీతమ్మధార (విశాఖపట్నం)



అవార్డు అందుకుంటున్న సిఎండి పృథ్వీతేజ్

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఇపిడిసిఎల్) మరో జాతీయ అవార్డు సొంతం చేసుకొంది. ఢిల్లీలో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యాన ఈ నెల 22, 23 తేదీలలో 18వ జాతీయ ఇంధన సదస్సు నిర్వహించారు. దీనిలో భాగంగా ఇంధన రంగంలోని వివిధ అంశాల్లో విశేష ప్రతిభ కనబరిచిన సంస్థలకు '12వ ఇన్నోవేషన్ ఇంపాక్ట్ అవార్డ్స్ ఫర్ డిస్కమ్స్' పేరిట అవార్డులు ప్రదానం చేశారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు కొత్త ఆవిష్కరణలను రూపొందిస్తూ, నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్న ఎపిఇపిడిసిఎల్‌కు 'కేటగిరీ ఎఫ్ - ఇన్నోవేషన్ విత్ ఇంపాక్ట్ - లార్జ్ డిస్కమ్స్' విభాగంలో అవార్డు లభించింది. ఈ మేరకు న్యూఢిల్లీలోని కన్నాట్ ప్లేస్ ది లలిత్‌లో బుధవారం జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఎపిఇపిడిసిఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృథ్వీతేజ్‌కు ఇండియన్ ఛాంబర్ అఫ్ కామర్స్ ఛైర్మన్ అనిల్ రాజన్ ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా పృథ్వీతేజ్ మాట్లాడుతూ సంస్థ ఉద్యోగులు, సిబ్బంది ఉత్తమ పనితీరుకు నిదర్శనంగా సంస్థ ఈ జాతీయ అవార్డును సొంతం చేసుకుందని తెలిపారు. ఉద్యోగులు జవాబుదారీతనం, పారదర్శకతతో విధులు నిర్వహిస్తూ వినియోగదారులకు మరింత నాణ్యమైన సేవలందించడం ద్వారా మరెన్నో అవార్డులను ముమ్ముందు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సంస్థ అధికారులకు, సిబ్బందికి ఆయన అభినందనలు తెలియజేశారు.

వెలువడినది
జాతీయ అంతర్జాతీయ పరిణామాలపై నివేదిక
(2024 సెప్టెంబర్ 29,30 తేదీల్లో న్యూఢిల్లీలో జరిగిన కేంద్ర కమిటీ సమావేశం ఆమోదించినది)
వెల : 15/-
ప్రజాశక్తి బుక్‌హౌస్
దోరు నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2
ఫోన్ : 0866-2577202, 9490099057

వెలువడినది
వ్యవసాయ కార్మిక రంగంలో కృషి - సమీక్ష
(2024 జనవరి 28- 30 తేదీల్లో తిరువనంతపురం, కేరళలో జరిగిన కేంద్ర కమిటీ సమావేశం ఆమోదించినది)
వెల : 20/-
ప్రజాశక్తి బుక్‌హౌస్
దోరు నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2
ఫోన్ : 9490099018, 9490099057

IN THE COURT OF THE HON'BLE IVth ADDL. DISTRICT JUDGE, ANANTHAPURAMU
M.V.O.P. No: 46/2023
Between:
R.Narayanamma ...Petitioner
V/S
Ranganaidu @ G.Rangappa Naidu and others ...Respondents
Notice To Respondent No:1
To,
R1: Ranganaidu @ G.Rangappa Naidu S/o Venkatesulu @ Venkataramudu, Major Hindu, R/at Yedduladoddi Village,Tuggali Mandal, Kurnool District.
పై దావాలో 1వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 18/11/2024 వ తేదికి పై కోర్టు వారు వాయిదా వేసినారు. కావున పై తెలిపిన కోర్టులో 18/11/2024వ తేదిన ఉదయం 10:30 గం॥లకు మీరు స్వతహాగా గానీ లేదా మీ తరుపు లాయరు కాని హాజరై ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు హాజరు కానిచో మీ పరోక్షమున కేసు తీర్మానించెదరని తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
A.NAGARJUNA REDDY, Advocate, Ananthapuramu.
Cell:9440874191

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, GOOTY
H.M.O.P. No:141/2023
Between:
G.Pavithra ...Petitioner
And
Manapati Venkatesh ...Respondent
Notice To Respondant
To,
Manapati Venkatesh S/o Late Manapati Sunkanna, Working as a Forest beat Officer, Forest Range office, Dhone, Kurnool Dist. R/of D.No:49-50A-569, Sri Ram Nagar, Dhone Post, Kurnool Dist.
పై నెంబరు కేసులో రెస్పాండెంటు అయిన మీ హాజరు నిమిత్తము 06/11/2024వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(By Order of the Court)
N.JAYARAM, Advocate, Ananthapuramu.
R.RAM GOPAL, Advocate, Gooty.
Cell No.9440044478, 9989160203

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

- జిల్లా మలేరియా అధికారి నూకరాజు

ప్రజాశక్తి - పత్తికొండ

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా నివారణాధికారి నూకరాజు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని మడ్డి గేరి వీధిలో బాలింత ప్రమీల చికున్ గున్యా వ్యాధితో బాధపడుతుండడంతో మలేరియా వైద్యాధికారులు, వైద్య సిబ్బంది కాలనీలో పర్యటించారు. జిల్లా మలేరియా నివారణాధికారి నూకరాజు మాట్లాడుతూ... ప్రమీల ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. నీరు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతోనే డెంగీ, చికున్ గున్యా, మలేరియాను నివారించవచ్చని తెలిపారు. దోమలు పుట్టకూడదు.. కుట్టకూడదనే నినాదంతో ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని సూచించారు. నీటిని వేడి చేసి చల్లారిన తర్వాత తాగాలని తెలిపారు. అనంతరం పంచాయతీ ఇఒ నరసింహులు కలిసి పారిశుధ్య పనులు పరిశీలించారు. డాక్టర్ సుజాత, మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు, ఆరోగ్య పర్యవేక్షకులు రవికుమార్, ప్రకాష్, వరలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పి మౌనిక, ఆరోగ్య కార్యకర్త చైతన్య పాల్గొన్నారు.

అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - ముప్పాళ్ల (పల్నాడు జిల్లా)

శ్రీనివాసరావు (ఫైల్)

అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన పల్నాడు జిల్లా ముప్పాళ్ల మండలంలో గురువారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని మాదల గ్రామానికి చెందిన ఉగ్గం శ్రీనివాసరావు (43) ఏడెకరాలు కౌలుకు పొలం తీసుకున్నారు. పత్తి, మిరప, వరి పంటలను సాగు చేశారు. ప్రతి సంవత్సరం కౌలు వ్యవసాయం నష్టాలతో సాగు తున్నప్పటికీ తేరుకుంటాననే ఉద్దేశంతో ఈ ఏడూ కౌలు వ్యవసాయం చేపట్టారు. అధిక వర్షాలు, ప్రతికూల పరిస్థితులతో పంట చేతికి రాకపోగా అప్పులు మిగిలాయి. దీనికి తోడు గత ఐదేళ్లగా వ్యవసాయంలో చేసిన అప్పులు కలిపి మొత్తం రూ.15 లక్షలు తేలాయి. దీంతో మానసిక ఒత్తిడికి లోనైన శ్రీనివాసరావు బుధవారం రాత్రి పశువుల పాక వద్ద పురుగుల మందుతాగి పడిపోయారు. గురువారం ఉదయం గమనించిన కుటుంబ సభ్యులు వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆయనకు భార్య గంగమ్మ, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

స్థానిక సమస్యలపై పోరాటాలు

- సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి వర్గ సభ్యులు సుధాకరప్ప

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

స్థానిక సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి వర్గసభ్యులు కె.సుధాకరప్ప, సిహెచ్.సాయిబాబా తెలిపారు. గురువారం కర్నూలు 32వ వార్డు సిపిఎం కార్యాలయంలో ఆటో యూనియన్ నాయకుల సమావేశం నిర్వహించారు. యూనియన్ ఉపాధ్యక్షులు బి.శంకర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సాయిబాబా, సుధాకరప్ప, కెప్రభాకర్ హాజరై మాట్లాడారు. కల్లూరు నుంచి పందిపాడు మీదుగా లక్ష్మీపురం వరకు రోడ్డు వెడల్పు చేసి సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎప్పుడో వేసిన రోడ్లు పెరిగిన జనాభాకు, ట్రాఫిక్‌కు ఏ మాత్రం సరిపోవడం లేదని తెలిపారు. పాఠశాల విద్యార్థులు, కార్మికులు విధులకు సక్రమంగా సమయానికి చేరుకోలేక పోతున్నారని చెప్పారు. రోజూ వేలాది వాహనాలు తిరుగుతూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తుంటే రోడ్లు వెడల్పు చేయాలన్న ఆలోచన ప్రభుత్వానికి రాకపోవడం సిగ్గు చేటన్నారు. నగరంలో పెరిగిన ట్రాఫిక్‌కు అనుకూలంగా ఫ్లైఓవర్లు నిర్మించాలని కోరారు. ఆటో అడ్డాలలో తాగునీరు, టాయిలెట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మిక సంఘం నాయకులు మద్దిలేటి, పలీ, మౌలాలి, నాగరాజు పాల్గొన్నారు.

ఉచిత ఇసుక హామీని అమలు చేయాలి

- సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

ఉచిత ఇసుక హామీని అమలు చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు పునరుద్ధరించాలని ఎపి భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) అధ్యక్ష, కార్యదర్శులు డి.అబ్దుల్ దేశాయ్, ఎస్‌డి.ఖాజా పాషా డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సూర్జిత్ భవన్‌లో భవన నిర్మాణ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులందరికీ ఉచితంగా ఇసుకను ఇవ్వడమే కాకుండా ముడిసరుకుల ధరలు తగ్గించి నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో ఇసుక కొరత వల్ల కార్మిక రంగం ఉపాధి లేక అవస్థలు పడ్డారని తెలిపారు. చివరికి ఆత్మహత్యలు చేసుకోవాల్సిన దుస్థితిని కల్పించిందని విమర్శించారు. కార్మికులకు ఇసుకను అందుబాటులోకి తీసుకొచ్చి నిర్మాణరంగం అభివృద్ధి కోసం తోడ్పాటు అందించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే భవన నిర్మాణ కార్మికులను సమీకరించి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

TATA
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డు చిరునామా : 11వ అంతస్తు, టవర్ ఏ, పెనిన్‌సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబయి-400 013.
బ్రాంచ్ చిరునామా : టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, అర్‌కె గల్లెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యూజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520 008.
స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
(ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద)
ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) మరియు రూల్ 9(1) యొక్క నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత / సహ-రుణగ్రహీత, లేదా వారి చట్టబద్ధ వారసులు / ప్రతినిధులు (రుణగ్రహీత)లకు ప్రకటన ఇవ్వడమేమనగా, **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్‌ఎఫ్‌ఎల్)**కు తాకట్టుపెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినది, అవి దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బాకీపడిన బకాయిల రికవరీ కొరకు **"ఎక్కడ ఉన్నది & అది అక్కడ అలాగే" మరియు "ఉన్నది ఉన్నట్లుగా మరియు ఏదేని రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" 11-11-2024న** విక్రయించబడుతుంది. రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకంలో ఏవేని వాయిదాలు/నిలిపివేయుటలో ఏవేని గైర్హాజరులో, సదరు సెక్యూర్డ్ అసెట్/ఆస్తిని ఇ-వేలం ద్వారా **సదరు 11-11-2024న మ.2.00 గం.లకు** విక్రయించబడుతుంది. బ్రాంచ్ చిరునామా : **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, అర్‌కె గల్లెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యూజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520 008** వద్ద విక్రయించబడుతుంది. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను **09-11-2024న సా.5.00 గం.ల వరకు** లేదా ముందుగా టిసిహెచ్‌ఎఫ్‌ఎల్ యొక్క అధీకృత అధికారికి దాఖలు చేయబడాలి.
సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి అమ్మకం అనునది **"ఎక్కడ ఉన్నది అది అక్కడ షరతుపై"** జరుపబడుతుంది, సంక్షిప్త వివరాలు దిగువ పేర్కొనబడినవి.

క్ర. సం.	రుణ భాతా నెం మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు) / సహ-రుణ గ్రహీత(లు) / చట్టబద్ధ వారసులు / చట్టబద్ధ ప్రనినిధి / హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
3.	TCHHL083300010010 7489 & TCHIN083 300010010 8342	శ్రీ షేక్ మహబూబ్ బాషా శ్రీమతి షేక్ ఫరీదా	భాతా నెం.TCHHL0833000100107489 క్రింద మీరు చెల్లించాల్సిన మరియు మీ బకాయి రూ. 19,30,607/- మరియు రుణ భాతా నెం. TCHIN0833 000100108342 క్రింద మీరు చెల్లించాల్సిన మరియు మీ బకాయి రూ. 93,317/- మొత్తం సరాసరి బకాయి రూ. 20,23,924/- & 12-08-2023	రూ. 19,00,000/- (రూపాయలు పందొమ్మిది లక్షలు మాత్రమే)	రూ. 1,90,000/- (రూపాయలు ఒకలక్షా తొంబైవేలు మాత్రమే)	భౌతికంగా

స్థిరాస్తి వివరణ : రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.180/2022 ఆధారంగా శ్రీమతి షేక్ ఫరీదా పేరునగల ధోన్ గ్రామం మరియు మండలం, కర్నూల్ జిల్లా, ధోన్ మున్సిపాలిటీ, కర్నూల్ జిల్లా, ధోన్ సబ్-రిజిస్ట్రేషన్ పరిధిలోని వార్డు నెం.8 యొక్క సర్వే నెం.258లోని క్రొత్తగా నిర్మించిన ఇంటి మొత్తం భాగం మరియు క్రింది విధంగా సరిహద్దు కలవు : **సర్వే నెం. 258 విస్తీర్ణం 70 చ.గ.లు, కొలతలు : తూర్పు-పడమర :** 5 గజాలు, **ఉత్తరం - దక్షిణం :** 14 గజాలు. **సరిహద్దులు : తూర్పు:** ఇ. మోహన్ స్థలం, **పడమర :** ఇ. సత్యరాజు స్థలం, **ఉత్తరం :** ఎం. వెంకటలక్ష్మమ్మ స్థలం, **దక్షిణం :** రోడ్డు.

వేలం వద్ద, సర్వజనులను వ్యక్తిగతంగా వారి బిడ్(లు) దాఖలుచేయవలసిందిగా కోరబడుచున్నవి. రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలకు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల్లోపు తదుపరి వడ్డీతో పూర్తి బకాయిలను చెల్లించుటకు చివరి అవకాశం ఇవ్వబడుతున్నది, విఫలం చెందితే షెడ్యూలు ప్రకారం స్థిరాస్తి విక్రయించబడును. అధీకృత అధికారికి వడ్డీ & ఖర్చులు (అమ్మకం ఖర్చులతోసహా), పై పేర్కొన్న బకాయి మొత్తాలను చెల్లించినట్లైతే లేదా వేలం తేదికి ముందు అట్టి సెక్యూర్డ్ డెట్ మొత్తాలను వడ్డీ మరియు ఖర్చులను చెల్లించినట్లు అతని సంతృప్తి మేరకు రుజువును ఇచ్చినట్లైతే ఇ-వేలం నిలిపి వేయబడుతుంది. ఈ అమ్మకంతో సంబంధించి విధులను నిర్వహించుటకు వేరే ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి లేరు, అయితే, నేరుగా లేదా నేరుగా కాకుండా స్థిరాస్తి అమ్మకంలో ఏవేని ఆసక్తి ఉన్న హాజరవచ్చును.
ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో నిర్దేశించిన నియమాలు మరియు దిగువ తదుపరి షరతుల ప్రాతిపదికన అమ్మకం ఉంటుంది:
గమనిక : ఇ-వేలం అనునది 11-11-2024న మ.2.00 గం.లు నుండి మ.3.00 గం.ల మధ్య 10 నిమిషాల చొప్పున పరిమిత పొడిగింపుతో https://bankauctions.in/ **ద్వారా చేపట్టబడును.**
నియమ మరియు నిబంధనలు :
1) ఇందు దిగువ షెడ్యూలులో ప్రత్యేకించి సూచించినవి క్రింది సంతకందారు యొక్క సమాచారం మేరకు గాంది, కాని ఈ ప్రకటనలో ఏవేని లోపాలు, తప్పులకు క్రింది సంతకందారు బాధ్యులు కారు. బిడ్ మొత్తంలో ఏవేని వివాదం ఏర్పడిన సందర్భంలో లేదా బిడ్దరుదారుగా, సెక్యూర్డ్ క్రెడిటర్ నిర్ణయం ప్రాతిపదికన మరొకసారి స్థిరాస్తి వేలం పెట్టబడుతుంది. **2) స్థిరాస్తిని రిజర్వు ధరకు తక్కువకు విక్రయించబడదు. 3)** బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/- (రూపాయలు పది వేలు మాత్రమే)గా ఉంటుంది. **4)** ఆస్తి కొనుగోలు కొరకు దాఖలుచేయబడిన బిడ్స్ అన్నీ **"టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్"** పేరున బ్రాంచ్ చిరునామా వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో పై పేర్కొన్నట్లుగా ధరావత్తు కలిగియుండవలెను. వేలం తరువాత గెలుపొందని బిడ్దరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగి ఇచ్చి చేయబడుతాయి. ఎస్ఇఎఫ్/ఆర్టీజిఎస్/ ఐఎంపిఎస్ ద్వారా ధరావత్తు చెల్లింపుకు దయచేసి అధీకృత అధికారిని సంప్రదించండి. **5)** అత్యధిక బిడ్దరుదారును గెలుపొందిన బిడ్దరుదారుగా ప్రకటించబడును మరియు బిడ్‌కు చట్టబద్ధంగా అర్హుడైనాడని అతన్ని/ ఆమెకు సమకూర్చ బడుతుంది మరియు బిడ్ మొత్తం రిజర్వు ధరకు తక్కువగా లేదని సమకూర్చబడుతుంది. ఇది అధీకృత అధికారి నిర్ణయం మేరకు ఆఫర్‌ధర స్పష్టతలేనట్లు భావించబడి రద్దు చేయబడుతుంది. **6)** కారణాలకు రికార్డు చేయబడిన, అధీకృత అధికారి వారి నిర్ణయం మేరకు అమ్మకంనిలిపి వేయబడవచ్చు/ వాయిదా వేయబడవచ్చును. **7) ముందస్తు అనుమతితో 28-10-2024న ఉ.11.00 గం.ల నుండి సా.5.00గం.ల మధ్య స్థిరాస్తి తనిఖీ చేసుకోవచ్చును. 8)** గెలుపొందిన బిడ్దరుగా ప్రకటించబడిన వ్యక్తి, ప్రకటించబడిన తరువాత వెంటనే 24 గంటల్లోగా అధీకృత అధికారికి కొనుగోలుచేసిన సొమ్ము / బిడ్ మొత్తానికి ఇరువై-ఐదు శాతం డిపాజిట్ చేయవలసి ఉంటుంది మరియు అట్టి డిపాజిట్ చేయుటలో విఫలం చెందినట్లైతే, తాజా వేలం/ప్రైవేట్ ట్రీటి ద్వారా అమ్మకం పెట్టబడుతు ఆస్తి జప్తు చేబయడుతుంది. **9)** పై విధంగా ప్రారంభ డిపాజిట్ చేసిన, కొనుగోలు చేసిన మొత్తాలు యొక్క మిగతా మొత్తాలను ఆస్తి అమ్మకం ఆమోదించబడిన తేదికి ముందు 15వ రోజున లేదా ముందుగా అధీకృత అధికారికి కొనుగోలుదారుచే చెల్లించవలసి ఉంటుంది లేదా 15వ రోజున ఆదివారం లేదా ఇతర సెలవు దినమైనచో, 15వ రోజున తరువాత మొదటి ఆఫీసు దినమున చెల్లించవలసి ఉంటుంది. **10)** పైన పేర్కొన్న కాలవ్యవధిలోగా ఏవేని చెల్లింపులు చేయుటలో డిఫాల్టిచెందిన సందర్భంలో, ఆస్తిని తాజా వేలం/ప్రైవేట్ ట్రీటి అమ్మకంకు పెట్టబడును. ధరావత్తుతోపాటు డిపాజిట్‌చేసిన మొత్తాలను **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** ద్వారా జప్తు చేయబడుతుంది మరియు డిఫాల్టి చెందిన కొనుగోలుదారు ఆస్తికి అన్ని క్లెయింలు పోగొట్టుకుందురు. **11)** ఆస్తికి సంబంధించి **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు తెలిసిన ఏవేని రుణభారాల వివరాలు: పై పట్టిక ప్రకారం ఉండును. క్లెయిమ్‌లు, ఏదైనా ఉంటే, ఆస్తికి మరియు దాని స్వభావం మరియు విలువకు సంబంధించిన ఏవైనా ఇతర తెలిసిన వివరాలు: పై పట్టిక ప్రకారం. ఆస్తిపన్ను, ఎలక్ట్రిసిటి బకాయిగల చట్టబద్ధమైన బాకీతోసహా ఆస్తిపైగల రుణభారాల గురించి ఆసక్తిగల బిడ్దరుదారుస్వంతగా స్వతంత్రంగా విచారణ చేసుకోవాల్సిందిగా సలహా ఇవ్వబడినది. **12) ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణకు విధానం కొరకు లేదా ఏవేని ఇతర వివరాలకు నిర్దేశ బిడ్దరుదారులు వీరిని సంప్రదించవచ్చు: సర్వీస్ ప్రొవైడర్, మెసర్స్ 4 క్లోజర్, బ్లాక్ నెం.605 ఏ, 6వ అంతస్తు, మైత్రివనం కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500038, దీని కో